నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD





మందమర్రి : విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మంచిర్యాల అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం తింటున్న విద్యార్థులు



# అల్పాహారం.. విద్యార్థులకు వరం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అట్టహాసంగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

.. మధ్యపేజీలో

- సోన్‌లో మంత్రి అల్లోల, మందమర్రిలో విప్ బాల్క సుమన్ శ్రీకారం
- ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్లు, కలెక్టర్లు
- విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన ప్రజాప్రతినిధులు
- ఉమ్మడి జిల్లాలో 2,67,768 మందికి ప్రయోజనం
- ఆనందంలో సర్కారు స్కూళ్ల విద్యార్థులు, తల్లిదండ్రులు

*సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యనందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, నిరుపేద విద్యార్థుల కడుపునింపేందుకు మరో వరంలాంటి పథకాన్ని తీసుకొచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, కలెక్టర్లు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించి.. వారితో కలిసి అల్పాహారం ఆరగించారు. నాలుగు జిల్లాల్లో 2,67,768 మందికి ప్రయోజనం చేకూరనుండగా, పిల్లలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.*

*- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ)*

### సీఎం సార్‌కు థాంక్యూ..



మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 6 : అమ్మానాన్న పొద్దున లేవంగనే కూలీ పనులకు పోతరు. నేను ప్రతి రోజూ తినకుంటనే స్కూల్‌కు వస్త. ఒక్కోసారి మస్తు ఆకలైతది. మధ్యాహ్న భోజనం ఎప్పుడు పెడ్తరా అని చూస్కుంట ఉంట. బెల్‌కాంగనే పోయి కడుపునిండా తింట. ఇక నుంచి ప్రతి రోజూ ఉదయం ఇక్కడ టిఫిన్ కూడా పెడ్తరట. మంచిగ వచ్చి తిని చదువుకుంట. ఇయ్యాల కూడా తిన్న. మస్తు టేస్టీగా ఉంది. సీఎం కేసీఆర్ సార్‌కు థాంక్యూ.

***- సన్విత, ఐదవ తరగతి, గర్మిళ్ల స్కూల్, మంచిర్యాల***



సోన్ : ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# నేడు మంచిర్యాలకు మంత్రి హరీశ్‌రావు

..2లో



- మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్న వైద్యారోగ్యశాఖ మాత్యులు
- రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.85 కోట్లతో నిర్మించే వడ్డనపల్లి లిఫ్ట్‌కు భూమి పూజ
- చెన్నూర్ పట్టణంలో 50 పడకల దవాఖాన ప్రారంభం
- రోడ్ షో, బహిరంగ సభకు జన సమీకరణపై దృష్టి



చెన్నూర్‌లో మంత్రి హరీశ్‌రావు ప్రారంభించే 50పడకల దవాఖాన భవనం

**రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి** తన్నీరు హరీశ్‌రావు శనివారం మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఆయాచోట్ల రూ. 140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. చెన్నూర్‌లో రోడ్‌షో, దొనబండలో భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా, పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి విజయవంతం చేసేందుకు నాయకులు ఏర్పాట్లు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భారీ కటౌట్‌లు, జెండాలతో ప్రధాన వీధులన్నీ గులాబీమయమయ్యాయి.

***- మంచిర్యాల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)***

### 28న భీం వర్ధంతిని వైభవంగా నిర్వహించాలి

- కలెక్టర్ బోర్కడే హేమంత్, పీవో చాహత్‌బాజ్‌పాయి

..8లో

- జోడేఘాట్‌లో ఎమ్మెల్యే సక్కుతో కలిసి సన్నాహక సమావేశం



కెరమెరి : మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్